**రైల్‌గన్**

జపాన్ మీడియం క్యాలిబర్ మారిటైమ్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (విద్యుదయస్కాంత) రైల్‌గన్‌ను యుద్ధనౌక నుంచి అక్టోబర్ 17న పరీక్షించింది. దీంతో ఈ గన్‌ను రూపొందించిన మొదటి దేశంగా జపాన్ నిలిచింది. దీన్ని జపనీస్ మారిటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (జేఎంఎస్‌డీఎఫ్) అక్విజిషన్ టెక్నాలజీ అండ్ లాజిస్టిక్స్ ఏజెన్సీ (ఏటీఏల్‌ఏ) సహకారంతో రూపొందించారు. ఇది అత్యంత వేగంతో క్షిపణులను ప్రయోగించడానికి రూపొందించిన అత్యాధునిక విద్యుదయస్కాంత ఆయుధం. ఇది ధ్వని వేగానికి ఏడు రెట్లు ఎక్కువగా ప్రయాణిస్తుంది.

# పారా క్రీడల్లో భారత పరాక్రమం

**ఆసియా పారా క్రీడలను పారా ఆసియాడ్ అని పిలుస్తారు. ఇది ఆసియా పారాలింపిక్ కమిటీ నియంత్రణలో నిర్వహించే బహుళ క్రీడా ఈవెంట్. ఈ క్రీడలను ఆసియా ఖండంలోని శారీరక వైకల్యం గల క్రీడాకారుల కోసం నిర్వహిస్తారు. ప్రతి నాలుగేండ్లకోసారి ఆసియా క్రీడలు జరిగిన తర్వాత పారా ఆసియన్ క్రీడలు నిర్వహిస్తారు.**

- ఈ క్రీడలను 2022, అక్టోబర్ 9 నుంచి 15 వరకు నిర్వహించాలి. కానీ కొవిడ్ కారణంగా వాయిదాపడి 2023లో నిర్వహించినా వీటిని '2022 పారా ఆసియా క్రీడలు' గానే పరిగణిస్తారు.
- చైనాలో 2010లో తొలి సారిగా గ్వాంగ్జౌలో పారా ఆసియన్ క్రీడలు నిర్వహించిన తర్వాత రెండో సారి '4వ పారా ఆసియన్ క్రీడలు' హాంగ్జౌలో 2023 అక్టోబర్ 22 నుంచి 28 వరకు నిర్వహించారు.
- ఈ క్రీడలను అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ గుర్తించింది. పారాలింపిక్ గేమ్స్ తర్వాత రెండో అతి పెద్ద క్రీడా ఈవెంట్‌గా పారా ఆసియన్ క్రీడలను పేర్కొంటారు.
- 5వ పారా ఆసియన్ క్రీడలు జపాన్‌లోని నగోయాలో 2026 అక్టోబర్ 14 నుంచి 22 వరకు నిర్వహిస్తారు.

**విశేషాలు**

- ఆతిథ్య నగరం– హాంగ్జౌ
- వేదికలు– హాంగ్జౌ, జెజియాంగ్
- నిర్వహణ తేదీలు: అక్టోబర్ 22 నుంచి 28 వరకు (7 రోజులు)
- ప్రారంభ వేదిక– హాంగ్జౌ ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్ స్టేడియం
- ప్రారంభకులు– డింగ్ గ్జుగ్జియాంగ్ (చైనా వైస్ ప్రీమియర్)
- పాల్గొన్న దేశాలు– 44
- పాల్గొన్న క్రీడాకారులు– 3,100
- క్రీడలు– 22
- క్రీడాంశాలు– 501
- భారత్ పాల్గొన్న క్రీడలు– 17
- భారత్ తరపున పాల్గొన్న క్రీడాకారులు– 313
- క్రీడల నినాదం– హార్ట్ టు హార్ట్ @ ఫ్యూచర్
- మస్కట్‌లు– కాంగ్ కాంగ్, లియాన్ లియాన్, చెన్ చెన్
- క్రీడల చిహ్నం– సర్జింగ్ టైడ్స్
- జ్యోతి ప్రజ్వలన– జియాలింగ్ (స్విమ్మర్)

**మార్చ్‌ఫాస్ట్‌లో భారత్**

- పతాకధారి– అమిత్ కుమార్ సరోహ (హర్యానా, డిస్కస్ త్రో, క్లబ్ త్రో)

**ముగింపు వేడుకలు**

- అతిథి– మజీద్ రషీద్ (అధ్యక్షుడు, పారా ఆసియా క్రీడలు)

## స్వర్ణాలు సాధించిన భారతీయులు

- జావెలిన్ త్రో– F64 పురుషుల విభాగంలో 25 ఏళ్ల సుమిత్ అంతిల్ (73.29 మీ. విసిరి స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు).
- జావెలిన్ త్రో పురుషుల F46 విభాగంలో సుందర్ సింగ్ గుర్జర్ (68.60 మీ. విసిరి ప్రపంచ రికార్డు సాధించాడు).

## 4వ ఆసియన్ పారా గేమ్స్–23




- జావెలిన్ త్రో F55 పురుషుల విభాగం– నీరజ్ యాదవ్
- జావెలిన్ త్రో F37 పురుషుల విభాగం– హనీ (55.97 మీ.)
- **ఆర్చరీ మిక్స్‌డ్ కాంపౌండ్:** శీతల్‌దేవి– రాకేష్ కుమార్ 151–149తో లిన్–గ్జిన్‌లి యాంగ్ (చైనా) పై నెగ్గి స్వర్ణం గెలిచారు.
- ఆర్చరీ మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం– రెండు చేతులు లేని శీతల్‌దేవి ఫైనల్లో 144–142 తో అలీమ్ సహిద (సింగపూర్)ను ఓడించి స్వర్ణం సాధించింది. ఇప్పటికే మిక్స్‌డ్ టీమ్‌లో స్వర్ణం గెలిచింది. శీతల్ కాళ్లతో విల్లును ఎక్కుపెట్టి లక్ష్యంపై సంధించింది. ఈ జమ్మూకశ్మీర్ ఆర్చర్ ఒకే క్రీడలో రెండు పసిడి పతకాలు నెగ్గిన తొలి భారత మహిళా అథ్లెట్‌గా రికార్డు సాధించింది.
- మహిళల డబుల్స్‌లో శీతల్ దేవి–సరిత జంట రజత పతకం గెలిచింది. పేదకుటుంబంలో పుట్టిన శీతల్ దేవి ఫోకోమేలియా అనే రుగ్మత కారణంగా చేతులు ఎదగలేదు. అయినా కాళ్లతో పనులు చేయడం నేర్చుకొని పారా ఆసియా క్రీడల్లో రెండు పసిడి పతకాలను సొంతం చేసుకుంది.



- బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్– SL3 ప్రమోద్ భగత్
- బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ SU5– తులసిమతి మురుగేశన్
- బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ SL4– సుహాస్ లాలినకెరె యతిరాజ్
- బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ SL3/SL4– నితీష్ కుమార్–తరుణ్ ధిల్లాన్
- మహిళల 10మీ. ఎయిర్ రైఫిల్– అవని లేఖరా (249.6 పాయింట్లు)
- మిక్స్‌డ్ 50m రైఫిల్ ప్రోన్ SH1– సిద్ధార్థ బాబు (247.7 పాయింట్లు)
- మహిళల లాంగ్ జంప్ T47– నిమిషా చక్కుంగల్పరంబిల్
- పురుషుల హై జంప్ T47– నిషాద్ కుమార్
- పురుషుల హై జంప్ T64– ప్రవీణ్ కుమార్
- పురుషుల హై జంప్ T63– శైలేష్ కుమార్
- 5000 మీ.–T11– అంకుర్ దామా
- 1500 మీ.T11– అంకుర్ దామా (ఒక ఆసియా పారా క్రీడల్లో రెండు బంగారు పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్)
- పురుషుల 1500 మీ. T38– రామన్ శర్మ
- మహిళల 1500 మీ. T11– రక్షిత రాజు
- పురుషుల డిస్కస్ త్రో F 54/55/56– నీరజ్ యాదవ్
- పురుషుల షాట్‌పుట్ F46– సచిన్ సర్జేరావు ఖిలారి (16.03 మీ.)
- పురుషుల క్లబ్ త్రో F51– ప్రణవ్ సూర్మా
- పురుషుల లాంగ్‌జంప్ T64– ధర్మరాజ సొలైరాజ్ (కొత్తగా ఆసియన్, పారా ఆసియన్ రికార్డు నెలకొల్పాడు)
- చెస్ పురుషుల వ్యక్తిగత ర్యాపిడ్ VI–B1– దర్పన్ ఇనాని
- చెస్ టీమ్ ర్యాపిడ్ VI–B1– దర్పన్ ఇనాని, సౌందర్య ప్రధాన్, అశ్విన్ మకానా
- పారాకానో KL2– ప్రాచీ యాదవ్ స్వర్ణంతో పాటు రజతం సాధించింది. కేఎల్2 విభాగంలో 54.96 సెకన్లలో లక్ష్యాన్ని చేరి పసిడిని సాధించింది. ఆసియా పారా గేమ్స్‌లో పారాకానో గోల్డ్ మెడల్‌ను గెలుచుకున్న తొలి భారతీయురాలు (6.80 మీ.)
- జీవాంజి దీప్తి T20 మహిళల 400 మీ. పరుగు తెలంగాణ అథ్లెట్ జీవాంజి దీప్తి 56.60 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణాన్ని సాధించింది. కైసింగ్ (థాయిలాండ్) రజతం, కానో నినా (జపాన్) కాంస్యం సాధించారు. 2024 పారిస్ పారా ఒలింపిక్స్ బెర్త్ సంపాదించింది. ఈమె వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందింది. నాగపురి రమేషన్ దగ్గర శిక్షణ తీసుకుంది.



- **వందో పతక విజేత:** పురుషుల 400 మీ. విభాగంలో 49.48 సెకన్లలో రేసును పూర్తి చేసి దిలీప్ మహద్ గవిత్ బంగారు పతకాన్ని సాధించి భారత్ 100 పతకాల మార్క్‌ను పూర్తి చేశాడు.




- **రొంగలి రవి:** షాట్‌పుట్‌లో ఎఫ్40 కేటగిరీలో 9.92 మీ. విసిరి రజతాన్ని సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆటగాడు.



- **కే లలిత:** మహిళల టీ11 1500 మీ. పరుగులో పుట్టుకతో అంధురాలైన కే లలిత రజతం గెలిచింది. ఈమె ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా, గుల్లంక గ్రామం, గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతానికి చెందింది.
- భారత పారా అథ్లెట్లు ఆరు ప్రపంచ రికార్డులు నెలకొల్పారు.
- ఇండియా 2010లో 14 పతకాలు, 2014లో 33, 2018లో 72 పతకాలు గెలుచుకుంటే 2023లో 111 పతకాలు గెలుచుకుంది.
- మెగా ఈవెంట్లలో అత్యధిక పతకాలు ఆసియా పారా క్రీడల్లో 111 పతకాలు సాధించింది. కామన్‌వెల్త్ క్రీడల్లో 101 పతకాలు, 2022 ఆసియా క్రీడల్లో 107 పతకాలు సాధించింది.
- కిర్గిజ్‌స్థాన్, నేపాల్, యెమెన్ తొలిసారిగా పతకాలు సాధించాయి.
- 24 దేశాలు మాత్రమే స్వర్ణాలు సాధించాయి.
- 33 దేశాలు ఏదో ఒక పతకం సాధించాయి.
- పతకాల పట్టికల స్థానంలో భారత్‌ది 5వ స్థానం.
- పాల్గొన్న దేశాల్లో 11 దేశాలు ఒక్క పతకం కూడా గెలవలేదు.

**భారత్ సాధించిన పతకాలు**

| క్రీడ | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| 1) అథ్లెటిక్స్ | 18 | 17 | 20 | 55 |
| 2) బ్యాడ్మింటన్ | 4 | 4 | 13 | 21 |
| 3) ఆర్చరీ | 2 | 3 | 2 | 7 |
| 4) షూటింగ్ | 2 | 2 | 2 | 6 |
| 5) చెస్ | 2 | 1 | 5 | 8 |
| 6) పారాకానో | 1 | 1 | 2 | 4 |
| 7) పవర్‌లిఫ్టింగ్ | 0 | 1 | 2 | 3 |
| 8) జూడో | 0 | 1 | 1 | 2 |
| 9) రోయింగ్ | 0 | 1 | 0 | 1 |
| 10) టేబుల్ టెన్నిస్ | 0 | 0 | 2 | 2 |
| 11) స్విమ్మింగ్ | 0 | 0 | 1 | 1 |
| 12) తైక్వాండో | 0 | 0 | 1 | 1 |
| మొత్తం | 29 | 31 | 51 | 111 |



**దేశాల పతకాల పట్టిక**

| ర్యాంకు | దేశం | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1) | చైనా | 214 | 167 | 140 | 521 |
| 2) | ఇరాన్ | 44 | 46 | 41 | 131 |
| 3) | జపాన్ | 42 | 49 | 59 | 150 |
| 4) | దక్షిణ కొరియా | 30 | 33 | 40 | 103 |
| 5) | భారత్ | 29 | 31 | 51 | 111 |



మిగతా 8వ పేజీలో..

అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్
శ్రీసాయి కోచింగ్ సెంటర్
కోదాడ
9948750605

